# పెన్ పవర్

10 YEAR ANNIVERSARY 2014 - 2024

తెలంగాణ రౌండప్

బుధవారం | 19 ఫిబ్రవరి 2025 | పేజీలు 8


## కేసీఆర్ 4 కోట్ల ప్రజల హీరో అయితే..
# మరి ఓట్లు ఎందుకు వేయలేదు



హైదరాబాద్ పెన్ పవర్: కేసీఆర్ 4 కోట్ల ప్రజల హీరో అయితే.. మరి ప్రజలు ఓట్లు ఎందుకు వేయలేదని శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రశ్నించారు. మీడియాతో చిట్ చాట్ సందర్భంగా గుత్తా ఈ కామెంట్స్ చేశారు. కేసీఆర్ త్యాగాలు చేసింది నిజమే.. తెలంగాణ ఉద్యమం నడిపించింది వాస్తవమే.. నాలుగు కోట్ల మంది హీరో

-5 లో

## 120 ప్రభుత్వ భూముల్లోనూ..!
# ఒప్పంద అక్రమ కట్టడాలు..?




ఫిబ్రవరి 14న అక్రమ షెడ్డును కూల్చివేస్తున్న రెవెన్యూ సిబ్బంది..




కూల్చివేసిన అక్రమ షెడ్డు మళ్ళీ నిర్మించిన కబ్జాదారులు..

- గతంలో గాజులరామారం..! ఇప్పుడు దుండిగల్ డి.పోచంపల్లి..
- రెవెన్యూ విజిలెన్స్ ఉన్నట్టా లేనట్టా..? తిలాపాపం తలాపిడికెడు చందంగా విజిలెన్స్ వ్యవస్థ..?

2023 లో గాజులరామారం దేవేందర్ నగర్ సర్వే నెంబర్ 329, అక్రమ నిర్మాణాల వ్యవహారంలో..! కుత్బుల్లాపూర్ ఆర్ఐ కీలకపాత్ర పోషించి ఒప్పంద అక్రమ నిర్మాణాల దందాలో.. ఒక్కో నిర్మాణానికి రూ.3 లక్షలు వసూల్ చేసి, సుమారు 70 కోట్లు గడించారని స్థానికుల ఫిర్యాదుతో విచారణ జరిపి ఆర్ఐ సహా ముగ్గురు విఆర్ఏలను అప్పటి కలెక్టర్ అమోయ్ కుమార్ ఐఏఎస్ సస్పెండ్ చేశారు.. ఆతర్వాత వందలాది అక్రమ నిర్మాణాలు కూల్చివేసిన సంగతి తెలిసిందే..! ఇదిలా ఉంటే ఇప్పుడు దుండిగల్ గండిమైసమ్మ మండలం దొమ్మర పోచంపల్లి ప్రభుత్వ భూముల్లోనూ, గాజులరామారం తరహాలోనే ఒప్పంద అక్రమ నిర్మాణాల సంస్కృతి మొదలైందని పలువురు ఆరోపిస్తున్నారు..! అందుకు నిదర్శనం..! ఒప్పందాలకు అనుగుణంగా చర్యలు చేపడుతున్నారని స్థానికుల నుండి సర్వత్రా ఆరోపణలు వస్తున్నాయి.. ఈనెల (ఫిబ్రవరి) 14న ఫోటోషూట్ చర్యల్లో భాగంగా, పాక్షిక కూల్చివేతలు చేపట్టారు.. అందులో ఓ ప్రత్యేక కబ్జాదారుని అక్రమ కట్టడాలకు, రెవెన్యూ అధికారులు చర్యలకు మినహాయింపు కల్పించడంపై పలు అనుమానాలకు తావిస్తోంది.. ఫిబ్రవరి 14న కూల్చివేసిన ఓ అక్రమ (బ్లూ కలర్) షెడ్డును కబ్జాదారులు మళ్ళీ నిర్మించినప్పటికీ అధికారుల చర్యలు శూన్యం..

మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, ఫిబ్రవరి 18:




రెవెన్యూ అధికారులు కూల్చి వేయకుండా సహకరిస్తున్న ప్రత్యేక కబ్జాదారుని అక్రమ నిర్మాణం..

-2లో

- తెలంగాణ ఆవిర్భావంతో బహిరంగంగా భూ కబ్జాలు.. బరితెగించి అధికారుల సహకారం..!
- దొమ్మర పోచంపల్లి సర్వే నెంబర్ 120 ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాల దందా..?
- ఒక్కో అక్రమ కట్టడానికి రూ.1 లక్షగా ముడుపులు నిర్ణయించిన కబ్జాదారులు..?
- పిల్లర్ల నిర్మాణాలకు రూ.3 నుండి 5 లక్షల వరకు ముడుపులు చెల్లిస్తున్నట్లు సమాచారం..!!
- ఫిబ్రవరి 14న రెవెన్యూ కూల్చివేతల్లో ఓ ప్రత్యేక కబ్జాదారుని రూముకు చర్యల మినహాయింపు..!
- సర్వే నెం.120/23లో ప్రత్యేక కబ్జాదారునికి చెందిన మరో పిల్లర్ల నిర్మాణాన్ని వదిలేశారని ఆరోపణ..
- ఫిబ్రవరి 14న కూల్చివేసిన అక్రమ షెడ్డును వెంటనే నిర్మించినా పట్టించుకోని రెవెన్యూ అధికారులు..
- కింది స్థాయి(ఫీల్డ్ స్టాఫ్) రెవెన్యూ సిబ్బంది సహకారంతోనే 120లో విచ్చలవిడిగా కబ్జాలు..?
- భూ కబ్జాపై పత్రికల్లో వార్తలు, ఫిర్యాదులు అధికారు లకు ఆదాయ వనరులుగా మారుతున్నాయా..?

## కీసరగుట్టలో మహాశివరాత్రి వేడుకలు..
# వైభవంగా నిర్వహించాలి..

ఆన్‌లైన్ వెబ్‌సైట్ ప్రారంభించిన మేడ్చల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి..

- శివరాత్రి పర్వదినం పురస్కరించుకొని కీసరగుట్టలో ఈనెల 24 నుండి మార్చి 1వరకు బ్రహ్మోత్సవాలు..!
- శ్రీ రామలింగేశ్వరస్వామి ఆలయంలో భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చూడాలి..
- వివిధ శాఖలు,ఆలయ కమిటీ సమన్వయంతో, భక్తులకు సకల సౌకర్యాలు కల్పించాలి..
- ఆన్‌లైన్‌లో ప్రత్యేక దర్శనం టిక్కెట్‌లు అందుబాటులో ఉంటాయన్న జాయింట్ కలెక్టర్..
- అదనపు క్యూలైన్‌లు ఏర్పాటుకై సంబంధిత అధికారులను ఆదేశించిన అదనపు కలెక్టర్..



-3 లో

## ఏటీఎం కార్డ్ సైజులో
## కొత్త స్మార్ట్ రేషన్ కార్డ్స్..!




హైదరాబాద్ పెన్ పవర్:కొత్త రేషర్ కార్డులపై స్పీడ్ పెంచింది తెలంగాణ ప్రభుత్వం. ముందుగా ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ లేని జిల్లాల్లో కొత్త రేషన్ కార్డ్స్ ఇవ్వాలని డిసైడ్ అయిన ప్రభుత్వం.. కొత్త రేషన్ కార్డులు

-5 లో

## ఆర్టీసీ ఎండి సజ్జనార్‌ను కలిసిన..
# ఆకుల సతీష్..

### జగద్గిరిగుట్ట బస్‌డిపో ఏర్పాటు చేయాలని వినతిపత్రం..

- జగద్గిరిగుట్ట బస్‌స్టాండ్‌లో స్థలం సరిపోక పోవడంతో బస్సుల పార్కింగ్‌కి ఇబ్బందులు..
- 2017 ఎన్నికల్లో మాజీ మంత్రి కేటీఆర్, స్థానిక ఎమ్మెల్యే బస్‌డిపో ఏర్పాటుకై హామీ విస్మరించారు..
- జగద్గిరిగుట్టకి రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి బస్సులు రాకతో పార్కింగ్ సమస్య..
- ప్రతిరోజూ నైట్ హాల్ట్ బస్సులు 40కి పైగా ఉంటాయని వినతిపత్రంలో ఆకులసతీష్..
- పార్కింగ్ సమస్యతో పాటు డ్రైవర్ కండక్టర్ బస బస్సులోనే దుర్భరంగా గడుపుతున్నారు..
- వీటితో పాటు 100 లోకల్ బస్సులు రాకపోకలతో ట్రాఫిక్ జామ్ అవుతుందని సతీష్ పేర్కొన్నారు..
- పక్కనే హెచ్ఎంటి స్థలం సర్వే నెంబర్ 50లో 10 ఎకరాలు కేటాయించాలని విజ్ఞప్తి..



-4 లో

# 120 ప్రభుత్వ భూముల్లోనూ..! ఒప్పంద అక్రమ కట్టడాలు..?



ఫిబ్రవరి 14న అక్రమ షెడ్డును కూల్చివేస్తున్న రెవెన్యూ సిబ్బంది..



కూల్చివేసిన అక్రమ షెడ్డు మళ్ళీ నిర్మించిన కబ్జాదారులు..

**●గతంలో గాజులరామారం..! ఇప్పుడు దుండిగల్ డి.పోచంపల్లి..**

**●రెవెన్యూ విజిలెన్స్ ఉన్నట్టా లేనట్టా..? తిలాపాపం తలాపిడికెడు చందంగా విజిలెన్స్ వ్యవస్థ..?**

2023 లో గాజులరామారం దేవేందర్ నగర్ సర్వే నెంబర్ 329, అక్రమ నిర్మాణాల వ్యవహారంలో..! కుత్బుల్లాపూర్ ఆర్ఐ కీలకపాత్ర పోషించి ఒప్పంద అక్రమ నిర్మాణాల దందాలో.. ఒక్కో నిర్మాణానికి రూ.3 లక్షలు వసూల్ చేసి, సుమారు 70 కోట్లు గడించారని స్థానికుల ఫిర్యాదుతో విచారణ జరిపి ఆర్ఐ సహా ముగ్గురు విఆర్ఏలను అప్పటి కలెక్టర్ అమోయ్ కుమార్ ఐఏఎస్ సస్పెండ్ చేశారు.. ఆతర్వాత వందలాది అక్రమ నిర్మాణాలు కూల్చివేసిన సంగతి తెలిసిందే..! ఇదిలా ఉంటే ఇప్పుడు దుండిగల్ గండిమైసమ్మ మండలం దొమ్మర పోచంపల్లి ప్రభుత్వ భూముల్లోనూ, గాజులరామారం తరహాలోనే ఒప్పంద అక్రమ నిర్మాణాల సంస్కృతి మొదలైందని పలువురు ఆరోపిస్తున్నారు..! అందుకు నిదర్శనం..! ఒప్పందాలకు అనుగుణంగా చర్యలు చేపడుతున్నారని స్థానికుల నుండి సర్వత్రా ఆరోపణలు వస్తున్నాయి.. ఈనెల (ఫిబ్రవరి) 14న ఫోటోషూట్ చర్యల్లో భాగంగా, పాక్షిక కూల్చివేతలు చేపట్టారు.. అందులో ఓ ప్రత్యేక కబ్జాదారుని అక్రమ కట్టడాలకు, రెవెన్యూ అధికారులు చర్యలకు మినహాయింపు కల్పించడంపై పలు అనుమానాలకు తావిస్తోంది.. ఫిబ్రవరి 14న కూల్చివేసిన ఓ అక్రమ (బ్లూ కలర్) షెడ్డును కబ్జాదారులు మళ్ళీ నిర్మించినప్పటికీ అధికారుల చర్యలు శూన్యం.. మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, ఫిబ్రవరి 18:



రెవెన్యూ అధికారులు కూల్చి వేయకుండా సహకరిస్తున్న ప్రత్యేక కబ్జాదారుని అక్రమ నిర్మాణం..


- తెలంగాణ ఆవిర్భావంతో బహిరంగంగా భూ కబ్జాలు.. బరితెగించి అధికారుల సహకారం..!
- దొమ్మర పోచంపల్లి సర్వే నెంబర్ 120 ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాల దందా..?
- ఒక్కో అక్రమ కట్టడానికి రూ.1 లక్షగా ముడుపులు నిర్ణయించిన కబ్జాదారులు..?
- పిల్లర్ల నిర్మాణాలకు రూ.3 నుండి 5 లక్షల వరకు ముడుపులు చెల్లిస్తున్నట్లు సమాచారం..!!
- ఫిబ్రవరి 14న రెవెన్యూ కూల్చివేతల్లో ఓ ప్రత్యేక కబ్జాదారుని రూముకు చర్యల మినహాయింపు..!
- సర్వే నెం.120/23లో ప్రత్యేక కబ్జాదారునికి చెందిన మరో పిల్లర్ల నిర్మాణాన్ని వదిలేశారని ఆరోపణ..
- ఫిబ్రవరి 14న కూల్చివేసిన అక్రమ షెడ్డును వెంటనే నిర్మించినా పట్టించుకోని రెవెన్యూ అధికారులు..
- కింది స్థాయి(ఫీల్డ్ స్టాఫ్) రెవెన్యూ సిబ్బంది సహకారంతోనే 120లో విచ్చలవిడిగా కబ్జాలు..?
- భూ కబ్జాపై పత్రికల్లో వార్తలు, ఫిర్యాదులు అధికారు లకు ఆదాయ వనరులుగా మారుతున్నాయా..?


నీతులు వళ్ళించే రెవెన్యూ అధికారులూ ఈ అక్రమ నిర్మాణాలపై చర్యలు ఎందుకు లేవు..? కబ్జాదారులతో ఒప్పందం కుదుర్చుకున్నారా..? ప్రభుత్వ భూముల్లో కొందరి భూ కబ్జాలకు మాత్రమే మినహాయింపు ఉందా..? దుండిగల్ రెవెన్యూ అధికారులు విధుల్లో ఉన్నారా లేరా..? చర్యలు తీసుకోని ఈ అక్రమ నిర్మాణాలకు సహకరించే అధికారి ఎవరు..? తహశీల్దార్ ఉన్నడా లేడా..? స్థానిక ఆర్ఐ, విఆర్ఏ, పర్యవేక్షణ ఏది.. సంబంధిత కబ్జాదారుని సామాజిక వర్గానికి చెందిన రెవెన్యూ అధికారి ప్రమేయంతోనే, సామాజిక వర్గపరంగా కబ్జాలను ప్రోత్సహిస్తున్నారా..? అంటూ స్థానికులు ఆరోపిస్తున్నారు..

మేడ్చల్ జిల్లా దుండిగల్ గండిమైసమ్మ మండలంలో ప్రభుత్వ భూముల్లో కబ్జాలను నియంత్రించడంలో రెవెన్యూ అధికారులు విఫలమవుతున్నారు.. రెవెన్యూ మొక్కుబడి చర్యలు కబ్జాదారులకు పునర్నిర్మాణానికి ఉపయోగకరంగా ఉంటున్నాయని సర్వత్రా ఆరోపణలు ఉన్నాయి.. దొమ్మర పోచంపల్లి సర్వే నెంబర్ 120 ప్రభుత్వ భూమిలోని పలు సబ్ డివిజన్‌లలో విచ్చలవిడిగా కబ్జాలకు పాల్పడుతుంటే..! అధికారులు నామమాత్రపు చర్యలతో మమా అనిపిస్తున్నారు.. ఫిర్యాదుల పోరు పడలేకనే చర్యలకు వెళ్తున్నట్లు స్పష్టమవుతుంది.. నిత్యం ఫీల్డ్‌లో తిరిగే సిబ్బంది.. ఒక ఆర్ఐ, తహశీల్దార్ ఉన్నప్పటికీ..! ఎక్కడికక్కడ అక్రమ కట్టడాలు జోరుగా నిర్మిస్తున్నారు.. వీళ్ళకు తోడు "నాట్ టు ఇంటర్ ఫేర్" కోర్టు ఆర్డర్లు తీసుకు రావడానికి, ప్రత్యేకంగా ఓ పనికిమాలిన బ్యాచ్ కూడా సిద్ధంగానే ఉంది.. ఎన్ని ఆర్డర్లు ఉన్నప్పటికీ సంబంధిత అధికారులను ప్రసన్నం చేసుకుంటేనే నిర్మాణాలు సాఫీగా కొనసాగుతాయని ఆరోపణలు.. సర్వే నెంబర్ 120 ప్రభుత్వ భూమిలోనే కొందరు పాత డాక్యుమెంట్‌లను కొనుగోలు చేయడం, గతంలో ఎప్పుడో జారీచేసిన, జీవో నెంబర్ 59 ఒక్కో పట్టాను పలుచోట్ల అక్రమ నిర్మాణాలకు చూపించడం పరిపాటిగా మారింది.. దుండిగల్ రెవెన్యూ కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్న ఈ ప్రభుత్వ భూమిలో కబ్జాదారులు, అధికారుల టక్కుటమారాలు సర్వసాధారణం అయ్యాయి..

## ఓ కబ్జాదారుని అక్రమ కట్టడాలకు.. రెవెన్యూ చర్యల మినహాయింపు..

దుండిగల్ గండిమైసమ్మ మండల రెవెన్యూ అధికారుల తీరు జిల్లా కలెక్టరేట్ ప్రజావాణి ఫిర్యాదులకు దారితీస్తుంది.. మేము అధికారులం, మేము ఏం చెబితే అదే శాసనం అనే తీరుతో వ్యవహరిస్తూ..! కబ్జాదారులకు బహిరంగంగా సహకరించడం అలవాటై పోయింది.. గత వారం (ఫిబ్రవరి 14న) కూల్చివేతల్లో ఓ ప్రత్యేక కబ్జాదారునికి చెందిన రెండు అక్రమ నిర్మాణాలపై కూల్చివేతలు చేపట్టకుండా రెవెన్యూ అధికారులు సహకరించడంపై తీవ్రంగా ఆరోపణలు వస్తున్నాయి.. బీఆర్ఎస్ భవన్ సమీపంలో ఓ అక్రమ నిర్మాణంపై గతేడాది అక్టోబర్ నెలలో కూల్చివేతలు చేపట్టిన, దుండిగల్ రెవెన్యూ అధికారులు..! అదేచోట మళ్ళీ గదిని నిర్మించినా చర్యలు శూన్యం.. నేటికీ చర్యలు చేపట్టకుండా చోద్యం చూస్తుండగా..! ఇదే కబ్జాదారుడు సర్వే నెంబర్ 120/23 ప్రభుత్వ భూమిలో ఏకంగా పిల్లర్‌తో మరో నిర్మాణం చేపట్టడంపై చర్యల ఊసే లేకపోవడం విశేషం.. 120 ప్రభుత్వ భూమిలో కబ్జాదారులు కొత్త సంస్కృతికి తెరలేపారని, గాజులరామారం తరహాలోనే ఒప్పంద నిర్మాణాలు చేపడుతున్నట్లు స్థానికులు చెబుతున్నారు..




ప్రత్యేక కబ్జాదారుని మరో అక్రమ నిర్మాణం పిల్లర్లతో ఇదే..

# కీసరగుట్టలో మహాశివరాత్రి వేడుకలు..
# వైభవంగా నిర్వహించాలి..



## ఆన్‌లైన్ వెబ్‌సైట్ ప్రారంభించిన మేడ్చల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి..

- శివరాత్రి పర్వదినం పురస్కరించుకొని కీసరగుట్టలో ఈనెల 24 నుండి మార్చి 1వరకు బ్రహ్మోత్సవాలు..!
- శ్రీ రామలింగేశ్వరస్వామి ఆలయంలో భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చూడాలి..
- వివిధ శాఖలు,ఆలయ కమిటీ సమన్వయంతో, భక్తులకు సకల సౌకర్యాలు కల్పించాలి..
- ఆన్‌లైన్‌లో ప్రత్యేక దర్శనం టిక్కెట్‌లు అందుబాటులో ఉంటాయన్న జాయింట్ కలెక్టర్..
- అదనపు క్యూలైన్‌లు ఏర్పాటుకై సంబంధిత అధికారులను ఆదేశించిన అదనపు కలెక్టర్..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, ఫిబ్రవరి 18:** కీసరగుట్ట శ్రీరామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించాలని..! జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి ఆదేశించారు..! శ్రీ రామలింగేశ్వర స్వామి దర్శనానికి ఆన్‌లైన వెబ్‌సైట్‌ను జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి మంగళవారం ప్రారంభిం చారు.. మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండలంలోని కీసర గుట్ట (కేసరగిరి క్షేత్రం) శ్రీ రామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలను వైభవోపేతంగా నిర్వహించాలని ఈ విషయంలో భక్తులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించడంతో పాటు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుం డా అవసరమైన చర్యలు తీసుకోవాలని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి సూచించారు.. మహాశివరాత్రి సందర్భంగా ఈనెల 24వ తేదీ నుంచి మార్చి 1వ తేదీ వరకు జరిగే బ్రహ్మోత్సవాలకు సంబంధించిన ఏర్పాట్లపై, ఆలయంలోని కార్యాలయంలో ఆలయ ఛైర్మన్ నారాయణ శర్మ, ఆలయ ఈఓ సుధాకర్ రెడ్డి, జిల్లా అధికారులు, ఆలయ కమిటీతో సమీక్ష సమావేశం నిర్వహించారు..

## సమస్యలు ఉన్నట్లయితే దృష్టికి తీసుకురావాలి..

జాతర సమయంలో ఆలయ పరిసరాల్లో అగ్నిమాపక సిబ్బందితో పాటు ఫైర్ ఇంజన్ అందుబాటులో ఉంచాలని, అలాగే గుట్టకింద ఉన్నచెరువు దగ్గర గజఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని మత్స్య శాఖ అధికారులకు సూచించారు.. కీసర ఆలయంకు సంబంధించి ఏమైనా ఇబ్బందులు, సమస్యలు ఉన్నట్లయితే తన దృష్టికి తీసుకురావాలని ఆలయ ఈవో, ఛైర్మన్‌కు తెలిపారు. అత్యవసర విభాగాలైన పోలీసు, ట్రాఫిక్, విద్యుత్తు, ఫైర్, మెడికల్, శానిటేషన్ విభాగాలలో మూడు షిప్టులలో విధులు నిర్వహించేలా సిబ్బందిని ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.. మహాశివరాత్రికి కీసరగుట్టలో శ్రీ రామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలను అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు కలిసి విజయవంతం చేయాలని అదనపు కలెక్టర్ సమావేశంలో స్పష్టం చేశారు.. భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక శీఘ్ర దర్శనం కల్పించేందుకు ఆన్‌లైన వెబ్‌సైట్‌ను అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి ప్రారంభించారు..ఈ సమావేశంలో ఆర్డిఓ ఉపేందర్ రెడ్డి, పోలీసు, విద్యా, వైద్య, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, ట్రాఫిక్, సమాచార, మత్స్య, ఫైర్, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు..



కీసరగుట్ట ఆలయంలో మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి..

## అధిక సంఖ్యలో భక్తుల తాకిడి..

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలకు వచ్చేసే భక్తులకు ఏలాంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు. అధికారులందరు సమన్వయంతో పనిచేసి భక్తులకు సౌకర్యాలు కల్పించాలని సూచించారు. మహాశివరాత్రితో పాటు అంతకు ముందు, ఆతర్వాత రోజుల్లోనూ భక్తులు ఎక్కువగానే వస్తారని దీనిని దృష్టిలో ఉంచుకొని ఆలయ సిబ్బంది సైతం ఎక్కువ మందికి స్వామి వారి దర్శనం కలిగేలా చూడాల్సిందిగా సూచించారు.. బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు సౌకర్యవంతంగా ఉండేందుకు అదనపు క్యూలైన్‌లను పెంచాలన్నారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉన్నందున ఆర్టీసీ ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలని, అదే విధంగా వృద్ధులకు, దివ్యాంగుల కోసం ఆటోలను అందుబాటులో ఉంచాలన్నారు..

## త్రాగునీరు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలి..

భద్రతా లోపాలు తలెత్తకుండా పోలీస్ శాఖ పటిష్ట బందోబస్తు నిర్వహించాలని అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి ఆదేశించారు.. భక్తులకు అత్యవసర చికిత్సకై అవసరమైన వైద్య సిబ్బంది, మందులు అందుబాటులో ఉండాలన్నారు. బ్యారికేడ్, దర్శనం క్యూ లైన్, పార్కింగ్‌కు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, ప్రస్తుతం ఎండలు పెరుగుతున్నాయని అందుకు జాతరలో భక్తులకు అందుబాటులో అవసరమైన త్రాగునీటిని అందుబాటులో ఉంచాలని వాటర్ వర్క్స్ విభాగానికి సూచించారు.. జాతరలో పరిశుభ్రమైన వాతావరణం ఉండేలా చూడాలని అందుకు సంబంధించి ఎప్పటికప్పుడు శానిటేషన్ చేయాలని ఈ విషయంలో మున్సిపాలిటి అధికారు అవసరమైన ప్రత్యేక ఏర్పాట్లు చేయాల్సిందిగా తెలిపారు. కీసరగుట్ట బ్రహ్మోత్సవాల జాతరలో పూజ సామాగ్రి , ఆహార పదార్థాల నుంచి మొదలుకొని అన్ని రకాల వస్తువుల విక్రయానికి సంబంధించి ధరలు భక్తులకు అందుబాటులో ఉండేలా చూడాలని, అధిక ధరలకు విక్రయించకుండా చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత శాఖ అధికారులు వ్యాపారులకు తెలియజేయాలని అన్నారు..


భక్తులకు ఆన్‌లైన్ వెబ్‌సైట్‌లో శీఘ్ర దర్శనం టిక్కెట్లను ప్రారంభిస్తున్న అదనపు కలెక్టర్..







# ఆర్టీసీ ఎండి సజ్జనార్‌ను కలిసిన..

# ఆకుల సతీష్..

## జగద్గిరిగుట్ట బస్‌డిపో ఏర్పాటు చేయాలని వినతిపత్రం..

సజ్జనార్‌ను కలిసి వినతిపత్రం అందజేస్తున్న ఆకుల సతీష్ టీమ్..



జగద్గిరిగుట్ట బస్టాండ్‌లో పరిస్థితి..



- జగద్గిరిగుట్ట బస్‌స్టాండ్‌లో స్థలం సరిపోక పోవడంతో బస్సుల పార్కింగ్‌కి ఇబ్బందులు..
- 2017 ఎన్నికల్లో మాజీ మంత్రి కేటీఆర్, స్థానిక ఎమ్మెల్యే బస్‌డిపో ఏర్పాటుకై హామీ విస్మరించారు..
- జగద్గిరిగుట్టకి రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి బస్సులు రాకతో పార్కింగ్ సమస్య..
- ప్రతిరోజూ నైట్ హాల్ట్ బస్సులు 40కి పైగా ఉంటాయని వినతిపత్రంలో ఆకులసతీష్..
- పార్కింగ్ సమస్యతో పాటు డ్రైవర్ కండక్టర్ బస బస్సులోనే దుర్భరంగా గడుపుతున్నారు..
- వీటితో పాటు 100 లోకల్ బస్సులు రాకపోకలతో ట్రాఫిక్ జామ్ అవుతుందని సతీష్ పేర్కొన్నారు..
- పక్కనే హెచ్‌ఎంటి స్థలం సర్వే నెంబర్ 50లో 10 ఎకరాలు కేటాయించాలని విజ్ఞప్తి..

మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, ఫిబ్రవరి 18: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్టలో నూతన బస్ డిపో ఏర్పాటుకు, సరిపడా స్థలం, నిధులు కేటాయించే విధంగా చూడాలని తెలంగాణ ఆర్టీసీ ఎండి సజ్జనార్‌కి ఆకల సతీష్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.. గత బీఆర్ఎస్ పాలకులు హామీలు ఇచ్చి విస్మరించారని ఆకల సతీష్ ఆరోపించారు.. 2017 ఎంపీ ఎన్నికల సందర్భంగా కేటీఆర్, స్థానిక ఎమ్మెల్యే వివేకానంద బస్ డిపో ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి విస్మరించారని, తక్షణమే బస్ డిపో ఏర్పాటుకు కావలసిన స్థలం అందుబాటులో ఉందని, వెంటనే ఏర్పాటు చర్యలు తీసుకోవాలని ఐపీఎస్ అధికారి ఆర్టీసీ ఎండి సజ్జనార్‌ను కోరారు.. ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ అసెంబ్లీ పరిధిలో జగద్గిరిగుట్ట బస్టాండ్ ఉదయం సాయంత్రం ట్రాఫిక్ రద్దీతో జిల్లా, లోకల్ బస్సులు ఇరుకైన రోడ్లలో వచ్చి వెళ్లడం, పార్కింగ్ లేకపోవడం, బస్సులు ఎక్కువ అవ్వడం వల్ల ప్రజలకు ప్రయాణికులకు నరకప్రాయంగా మారిందని ఆకుల సతీష్ వివరించారు.. జగద్గిరిగుట్ట బస్టాండ్ నుండి తెలంగాణ వివిధ జిల్లాలకు రోజుకి 80 బస్సులు వచ్చి వెళ్తుంటాయి, రాత్రిపూట దాదాపు 40 బస్సులకు బస్టాండ్‌లో పార్కింగ్ సౌకర్యం లేకపోవడంతో పక్కనే ఉన్న కొండపై ఎలాంటి మౌలిక వసతులు లేకుండా డ్రైవర్లు, కండక్టర్లు బస్సులు పార్కింగ్ చేసుకొని నానా ఇబ్బందులకు గురవుతున్నారు..

### ఖాళీగా ఉన్న హెచ్‌ఎంటి స్థలం కేటాయించండి..


జిల్లా బస్సులు వచ్చి వెళ్లడానికి, పార్కింగ్ చేసుకోవడానికి ఇబ్బందికరంగా తయారైందని, దీనికి తోడు లోకల్ బస్సులు రోజుకి 100 ట్రిప్పులు రావడం ఉదయం సాయంత్రం ట్రాఫిక్ సమయంలో ప్రజలకి ఆర్టీసీకి ఇబ్బంది కలుగుతుందని అన్నారు.. కావున తక్షణమే బస్ డిపో స్థలం కోసం పక్కనే ఉన్న హెచ్‌ఎంటి ఖాళీ స్థలం సర్వే నెంబర్ 50లో 10 ఎకరాల స్థలం కేటాయించాలని కలెక్టర్‌కి లేఖ రాయాలని, నూతన బస్టాండ్ నిర్మాణం కోసం నిధులు కేటాయించే విధంగా చూడాలని తెలంగాణ రాష్ట్ర రవాణా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ సజ్జనార్ ఐపీఎస్‌ను వ్యక్తిగతంగా కలిసి, పరిస్థితి వివరించి వినతి పత్రం సమర్పించారు.. ఈ సందర్భంగా వారు ప్రభుత్వ స్థలం కేటాయింపు కోసం కలెక్టర్‌కి లెటర్ రాస్తామని, స్థలం కేటాయించిన వెంటనే బస్ డిపో నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇవ్వడంపై హర్షం వ్యక్తం చేశారు... ఈ కార్యక్రమంలో ఆకుల సతీష్, శ్రీనివాస్ గౌడ్, అరుణ్ రావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు..



దోమల బెడదకు బస్సులో బసచేస్తున్న సిబ్బందికి దోమలనుండి రక్షణగా..



రాత్రి సమయంలో వివిధ జిల్లాల నైట్ హాల్ట్ బస్సులు..



బస్సులోనే డ్రైవర్ కండక్టర్ కష్టాలు..

---

# చరిత్ర సృష్టించి పదకొండేళ్లు: హరీశ్ రావు

- స్వరాష్ట్ర సాధనకు తెలంగాణ ఉవ్వెత్తున ఉద్యమించిందన్న హరీశ్ రావు
- 2014 ఫిబ్రవరి 18న బిల్లుకు ఆమోదం లభించిందని గుర్తు చేసుకున్న హరీశ్ రావు
- కేసీఆర్ కృషి, తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేరిన రోజు అన్న హరీశ్ రావు

హైదరాబాద్ పెన్ పవర్:చరిత్ర సృష్టించి 11 ఏళ్లు అయిందని, సరిగ్గా 2014 ఫిబ్రవరి 18వ తేదీన లోక్ సభలో తెలంగాణ బిల్లుకు (ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ బిల్లు) ఆమోదం లభించిందని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. స్వరాష్ట్ర సాధన కోసం తెలంగాణ ఉవ్వెత్తున ఉద్యమించిందని, 2014లో ఇదే రోజున నవచరిత్రకు పునాది పడిందని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేశారు.కేసీఆర్ కృషి, తెలంగాణ ప్రజల ఆకాంక్ష ఫలించింది ఈరోజే (2014 ఫిబ్రవరి 18) అన్నారు. కేసీఆర్ నేతృత్వంలోని ప్రజా ఉద్యమం కారణంగా పదకొండేళ్ల క్రితం లోక్ సభలో తెలంగాణ బిల్లు పాసైందని గుర్తు చేసుకున్నారు. ఆ రోజు బిల్లు పాసైన తర్వాత కేసీఆర్ నేతృత్వంలో జరిగిన సంబరాలకు సంబంధించిన ఫొటోను ఎక్స్ వేదికగా పంచుకున్నారు.



# జనసాంద్రతలో ఢిల్లీని దాటేసిన హైదరాబాద్.. రాబోయే 6 ఏళ్లలో పెరగనున్న వృద్ధులు





**హైదరాబాద్ పెన్ పవర్:**వామ్మో హైదరాబాద్ జనాభా రోజురోజుకు పెరిగిపోతుంది.. జనసాంద్రత బాగా పెరిగిపోతోంది. చదరపుకిలోమీటరుకు అత్యధికంగా 18వేలకు పైగా జనాభా నివసిస్తున్నారు. ఇది దేశ రాజధాని ఢిల్లీ కంటే చాలా ఎక్కువ. పెరుగుతున్న పట్టణీకరణతో తెలంగాణలోని వివిధ ప్రాంతాలనుంచే కాకుండా వివిధ రాష్ట్రాలనుంచి వచ్చే వారితో హైదరాబాద్ నిండిపోతోంది.రాబోయే రోజుల్లో ఇది మరింత పెరగనుంది.. దీంతో వృద్ధుల జనాభా 80శాతం పెరిగే అవకాశాలున్నాయని, జనసాంద్రత ఆందోళన చెందే స్థాయిలో పెరుగుతుందని తాజా నివేదికలు చెబుతున్నాయి.
జనాభా సాంద్రతలో హైదరాబాద్ ఢిల్లీని మించిపోయింది. చదరపు కిలోమీటర్ కు18వేల161 ప్రజలు జీవిస్తున్నారు. మరోవైపు వృద్ధుల సంఖ్య గణనీయంగా పెరగనుందన్న అంచనాలు, యువ జనభా తగ్గదల ఉండనున్నట్లు నివేదికలు చెబుతుండటం ఆందోళన కలిగిస్తోంది. తెలంగాణ స్టాటిస్టికల్ అబ్ స్ట్రాక్ట్ (%బాబాబా%)2024 ప్రకారం..ఢిల్లీలో చదరపు కిలోమీటర్ కు 11వేల313 జనాభా ఉండగా.. హైదరాబాద్ లో చదరపు కిలోమీటర్ కు 18వేల161 మంది నివసిస్తున్నారు. దేశం విషయానికి వస్తే జనసాంద్రతలో ముంబై అగ్రస్థానంలో ఉంది. ఇక్కడ చదరపు కిలోమీటర్ కు 28వేల 508 మంది నివసిస్తున్నారు. ప్రపంచంలో అయితే అత్యధికత జనసాంద్రత కలిగిన నగరం ఫిలిప్పీన్స్ లోని మనీలా. ఇక్కడ చదరపు కిలోమీటర్ కు 43వేలకు పైగా జనం నివసిస్తున్నారు. వేగంగా పెరుగుతున్న పట్టణీకరణ హైదరాబాద్ అభివృద్ధి పథంలో నడుస్తుందన్న సంతోషపడ్డా.. దాని వెనకాలే నగరానికి ప్రజలు పెద్ద ఎత్తున తరలి వస్తుండటంతో మౌలిక సదుపాయాలు, పబ్లిక్ సర్వీస్ , గృహ నిర్మాణం వంటి సమస్యలు తలెత్తున్నాయని టౌన్ ప్లానర్లు అంటున్నారు.
హైదరాబాద్‌లో అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీ సెక్టార్ దాని సాంస్కృతిక,చారిత్రక ప్రాముఖ్యతతో పాటు, నిపుణులు, విద్యార్థులు,వ్యవస్థాపకులను ఒక అయస్కాంతంగా మారుస్తుందని నిపుణులు అంటున్నారు. హైదరాబాద్ జనాభా సాంద్రత పెరుగుతున్నప్పటికీ, తెలంగాణలో మాత్రం జనాభా తగ్గుదల సమస్యలు ఎదుర్కొంటుందని నివేదికలు చెబుతున్నాయి.
మరోవైపు 2031 నాటికి తెలంగాణలో జనాభా తగ్గుదల కనిపిస్తుంది..జాతీయ జనాభాలో రాష్ట్ర వాటా 0.23 శాతం పాయింట్లు తగ్గుతుందని అంచనా.యువజనాభా తగ్గి, 40ఏళ్ల పైబడిన వారి సంఖ్య గణనీయంగా పెరుగుతుందని చెబుతున్నాయి. ముఖ్యంగా 80 యేళ్లు నిండిన వారి సంఖ్య తెలంగాణ ఎక్కువగా ఉండబోతోందని, వీరి సంఖ్య ఏకంగా 80శాతం పెరుగుతుందని నివేదికలు చెబుతున్నాయి. ఇది రాబోయే దశాబ్దాలలో తెలంగాణ ఎదుర్కొనే వృద్ధాప్య జనాభాకు సంకేతంగా కనిపిస్తోంది. 2011 జనాభా లెక్కల ప్రకారం.. తెలంగాణ జనాభా 3.5 కోట్లు.1లక్షా 12వేల 077 చదరపు కిలోమీటర్ల భౌగోళిక ప్రాంతం ఉంది. సగటున చదరపు కిలోమీటరుకు 312 మంది జనాభా సాంద్రత ఉంది. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఇది చాలా తక్కువ. 300 మంది చదరపు కిలోమీటర్ల సాంద్రత కలిగిన అత్యల్ప 10 రాష్ట్రాలలో ఒకటి తెలంగాణ.- జనాభా ఒత్తిడి ఎక్కువగా ఉన్న బీహార్ లేదా పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాలతో పోలిస్తే ఇది చాలా తక్కువ.
2031 నాటికి తెలంగాణ జనాభా 3.92 కోట్లకు చేరుకుంటుందని అంచనా వేయబడింది. అయితే జాతీయ జనాభా వాటాలో స్వల్ప తగ్గుదలను సూచిస్తుంది. 2021లో 2.77శాతం ఉన్న జనాభా 2031లో 2.66శాతానికి తగ్గుతుందని నివేదికలు చెబుతున్నాయి. ప్రత్యేకించి ఐదేళ్ల లోపు పిల్లల జనాభా 21 శాతం తగ్గనుంది. అయితే 60ఏళ్లకు పైబడిన వృద్ధుల జనాభా 60 శాతంపైగా పెరుగుతుందట. ఈ జనాభా మార్పు చాలా తీవ్ర పరిణామాలకు దారితీస్తుంది.
తెలంగాణజనాభాలో ఈ మార్పులు కీలక పరిణామాలకు దారి తీస్తాయని నిపుణులు చెబుతున్నారు. వృద్ధులు, యువత అవసరాల తీర్చడం, వృద్ధి, స్థిరత్వాన్ని సమతుల్యం చేయడం ఓ సవాల్ గా మారుతుందని అంటున్నారు.

## లక్షకే డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్ సర్టిఫికెట్స్.. హైదరాబాద్‌లో ఫేక్ సర్టిఫికెట్ ముఠా అరెస్ట్




**హైదరాబాద్ పెన్ పవర్:** ఫిలింనగర్ లో ఫేక్ సర్టిఫికెట్ ముఠాను పోలీసులు పట్టుకున్నారు. దేశ వ్యాప్తంగా పలు యూనివర్సిటీల పేరుతో ఫేక్ సర్టిఫికెట్స్ తయారు చేసి అమ్ముతున్న ఆరుగురు గ్యాంగ్ సభ్యులను వెస్ట్ జోన్ టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. నిరుద్యోగులు ,యువతను టార్గెట్ చేసిన కేటుగాళ్లు.. లక్ష నుంచి లక్షన్నర వరకు డిగ్రీ, డిప్లొమా,పీజీ ,ఇంజినీరింగ్ సర్టిఫికెట్స్ ను డెలివరీ చేస్తున్నారు. తెలంగాణ, ఆంధ్రా, అన్న యూనివర్సిటీ చెన్నై పేరు మీద ఫేక్ సర్టిఫికెట్స్ తయారు చేస్తుంది ఈ గ్యాంగ్. ఫేక్ సర్టిఫికెట్స్ తో కొందరు విదేశాలకు సైతం వెళ్లినట్లు గుర్తించారు పోలీసులు.హైద్రాబాద్ టాస్క్ ఫోర్స్ డీసీపీ సుధీంద్ర వివరాల ప్రకారం.. ఫిబ్రవరి 17న సాయంత్రం వజహత్ అలీ ఫేక్ సర్టిఫికెట్ తో దొరికాడు. రాజిఉల్లా ఖాన్, హబీబ్ ఇద్దరు ఉన్నట్లు వజహత్ అలీ మొదట చెప్పాడు. మిగతా గ్యాంగ్ కూడా ఉందని ఇన్ఫర్మేషన్ వచ్చింది. ఫిబ్రవరి 18న పరేడ్ గ్రౌండ్ దగ్గర గ్యాంగ్ సభ్యులు అందరూ వచ్చినట్లు సమాచారం వచ్చింది. వాళ్ల దగ్గర ఉన్న ఫేక్ సర్టిఫికెట్స్ స్వాధీనం చేసుకున్నాం. పోలీసులు నిఘా ఉందని సిటీ వదిలి పారిపోవడానికి గ్యాంగ్ ప్లాన్ చేసింది..అందుకే సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ దగ్గర్లో కలిశారు. వజహత్ అలీ నిజామాబాద్ వాసి. హబీబ్ అబ్రాడ్ కన్సల్టెన్సీ రన్ చేస్తున్నాడు. గతంలో హబీబ్ పై నాలుగు నకిలీ సర్టిఫికెట్స్ కేసులు నమోదయ్యాయి. ఏజెంట్స్, సబ్ ఏజెంట్స్ ద్వారా ఈ ఫేక్ సర్టిఫికెట్స్ దందా నిర్వహిస్తున్నారు. జాబ్ లేకుండా ఉన్న వారు, మ్యారేజ్ కానీ వాళ్లను టార్గెట్ గా ఈ సర్టిఫికెట్స్ దందా చేస్తున్నారు. ఆరుగురు సభ్యుల ముఠా డిగ్రీ, ఇంజనీరింగ్ ,డిప్లొమా ఫేక్ సర్టిఫికెట్స్ ను తయారు చేస్తుంది. ఒక్కో సర్టిఫికెట్ ను లక్షన్నర నుంచి ఎక్కువ కూడా పెట్టి కొనుగోలు చేస్తున్నారు. వాళ్ల దగ్గర 114 సర్టిఫికెట్స్ దొరికాయి. సునీల్ కపూర్, రాహుల్ తివారి యూపీ నుంచి ఈ సర్టిఫికెట్స్ తయారు చేసి పంపిస్తున్నారు. కొరియర్ ద్వారా సర్టిఫికెట్స్ డెలివరి చేస్తున్నారు. 4 లాప్ టాప్స్, ప్రింటర్, రాయల్ ఎన్ ఫిల్డ్ బైక్, విసిటింగ్ కార్డ్స్ , మొబైల్ ఫోన్స్ సీజ్ చేసాం. మొబైల్ ఫోన్స్ పరిశీలిస్తున్నాం. ఇంకా దర్యాప్తు జరుగుతుంది, ఏజెంట్స్, యూపీలో ఉన్న వారిని త్వరలో పట్టుకుంటాము. ఇలాంటి షార్ట్ కట్ పద్ధతిలో సర్టిఫికెట్స్ తీసుకోవద్దని కోరుతున్నాం అని డీసీపీ తెలిపారు.

## ఏటీఎం కార్డ్ సైజులో కొత్త స్మార్ట్ రేషన్ కార్డ్స్..!

- మొదటి పేజీ తరువాయి
ఎలా ఉండాలి.. డిజైన్లు, రేషన్ కార్డులపై ఫ్యామిలీ ఫోటోలు ఉండాలా?వద్దా.. అనే వాటిపై సీఎం రేవంత్ రెడ్డితో అధికారులు చర్చిస్తున్నారు. ఈ క్రమంలో కొత్త రేషన్ కార్డులను ఏటీఎం కార్డ్ సైజ్ లో స్మార్ట్ రేషన్ కార్డులను తీసుకొచ్చేందుకు ప్రభుత్వం సిద్ధమవుతుందని తెలుస్తోంది. ఇప్పటికే పలు రేషన్ కార్డ్ డిజైన్లను సీఎంకు చూపించారు అధికారులు .అయితే ముందుగా లక్ష కొత్త రేషన్ కార్డులు ఇచ్చేందుకు అధికారులు ఏర్పాటు చేస్తున్నారు. వీటి కోసం షార్ట్ టెండర్లు పిలిచేందుకు సిద్ధమైంది. ప్రజాపాలన, గ్రామసభలు, మీసేవ, కులగణనలో అప్లై చేసుకున్న అర్హులకు కొత్త రేషన్ కార్డులు ఇచ్చేందుకు సిద్ధమవుతోంది. ఎన్నికల కోడ్ లేని జిల్లాల్లో రేషన్ కార్డుల పంపిణీకి ఏర్పాట్లు చేస్తోంది.
**ముందుగా కోడ్ లేని జిల్లాల్లో కొత్త రేషన్ కార్డులు..**
ఎమ్మెల్సీ కోడ్ అమల్లో లేని జిల్లాలో వెంటనే రేషన్ కార్డులు జారీ చేయాలని సీఎం ఆదేశించిన సంగతి తెలిసిందే.. ఉమ్మడి జిల్లాల వారీగా చూస్తే.. ఖమ్మం, నల్లగొండ, వరంగల్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్, ఆదిలాబాద్ జిల్లాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో ఉంది. హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్ నగర్ జిల్లాలో మాత్రం ఎన్నికల కోడ్ అమల్లో లేదు. సీఎం ఆదేశాలతో ఈ మూడు జిల్లాల్లో రేషన్ కార్డుల జారీ ప్రక్రియ షురూ కానుంది.త్వరగా కొత్త రేషన్ కార్డులు ఇచ్చి ఉగాది నుంచి సన్నబియ్యం పంపిణీ చేస్తామని చెప్పింది ప్రభుత్వం.

## కేసీఆర్ 4 కోట్ల ప్రజల హీరో అయితే.. మరి ఓట్లు ఎందుకు వేయలేదు

- మొదటి పేజీ తరువాయి
అయితే ప్రజలు ఓట్లు ఎందుకు వేయలేదన్నారు.
ప్రభుత్వం 100 శాతం పర్ఫెక్ట్ కులగణన సర్వే చేసింది
అసలు కులగణ మీద.. బీసీల జనాభాపై లెక్క ఎక్కడ ఉంది?
దేశంలోనే బీసీ కులగణన చేసింది ఇది మొదటిసారి కదా
బీఆర్ఎస్ హయాంలో చేసిన సమగ్ర కుటుంబ సర్వే ఆఫీసియల్ రికార్డు లేదు..
అసెంబ్లీ లో పెడితే రికార్డు లో ఉండేది.
ప్రజలతో మమేకమైన వాడే నాయకుడు అవుతాడు..
కులం, మతం తో సంబంధం ఉండదు.
బీసీ రిజర్వేషన్లు 42% అసెంబ్లీ లో పెట్టి పాస్ చేయించి పార్లమెంట్ కు పంపిస్తాం.
బీజేపీ బీసీ కులగణ కు వ్యతిరేకమని అందరికీ తెలిసిందే.
ఉచితాల పై ఒక కఠినమైన చట్టం రావాల్సిందే..
రాష్ట్ర బడ్జెట్ బట్టి పథకాలు ఉండాలి..
ఈ ప్రభుత్వ పాలనా పర్వాలేదు...
నువ్వు నేను కోరుకుంటే ఎన్నికలు రావు...
ప్రభుత్వం పడిపోతుంది అంటే అది అధికారం కోల్పోయిన బాధలో మాట్లాడుతున్నారని ప్రజలు అనుకుంటారు.
ఈ కులం, మతం గురించి ప్రశ్నించుకోవడం మంచిది కాదు..
అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికలు కలిసి వస్తే పార్టీ ల పై, ప్రభుత్వం పై, అభ్యర్థుల పై భారం తగ్గుతుంది.
సరైన ధర, కరెంటు ఇవ్వకపోతే ప్రజలు, రైతులే రోడ్డు పైకి వస్తారు.
అప్పుడు మనం వెళ్ళి ఆ గుంపులో కూర్చోవాల్సిందే....

## మస్క్ డిసిషన్ మేకర్ కాదు.. సలహాదారు మాత్రమే..



**హైదరాబాద్ పెన్ పవర్:** ట్రంప్ ప్రభుత్వంలో టెస్లా అధినేత, బిలియనీర్ ఎలాన్ మస్క్ పాత్ర ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. అమెరికా డిపార్టుమెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిసియెన్సీ (%ణూ+జు%) పర్యవేక్షకుడిగా ఎలాన్ మస్క్ ను నియమించినప్పటికీ డాగీలో మస్క్ డాగీ ఉద్యోగి కాదని.. అతనికి ఎలాంటి నిర్ణయాధికారం లేదని వైట్ హౌజ్ వర్గాలు చెబుతున్నాయి. మస్క్ పాత్ర అధ్యక్షుడికి సలహాలు ఇవ్వడం, అతని ఆదేశాలు తెలియజేయడం మాత్రమే నని ఇతర సీనియర్ సలహాదారుల మాదిరిగా మస్క్ కు ప్రభుత్వ నిర్ణయాలు స్వయంగా తీసుకునే రైట్స్ లేవని వైట్ హౌజ్ ఆఫీస్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ స్పష్టం చేశారు. న్యూమెక్సికో రాష్ట్రం ఇటీవల మస్క్ పై కోర్టు లో వేసిన కేసుకు సంబంధించి ఈ వ్యాఖ్యలు చేశారు. ట్రంప్ పాలనలో మస్క్ జోక్యం చాలా ఉందని తెలిసిందే.. అమెరికా ఎఫిసియెన్సీ శాఖ లో స్పెషల్ గవర్నమెంట్ ఉద్యోగిగా మస్క్ తన మార్క్ ను చూపిస్తున్నారు. అన్ని శాఖల్లో వృధాఖర్చు ను గుర్తించి తొలగించే పనిలో పడ్డారు. మస్క్ నిర్ణయంతో వేలాది మంది ఉద్యోగులు తమ ఉద్యోగాలు కోల్పోయారు. గత నెలలో ట్రంప్ రెండో సారి అధికారం చేపట్టాక ట్రంప్ పరిపాలన ప్రధాన చర్చనీయాంశంగా మారింది. అయితే ఎలాన్ మస్క్ ను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కు మంచి నమ్మకస్తుడు. ప్రభుత్వశాఖల్లో వృధాఖర్చు విషయంలో మస్క్ సలహాలు బాగా పనికొచ్చాయని.. ఇకముందు కూడా విద్యాశాఖ లాంటి మరికొన్ని శాఖలను మస్క్ తనిఖీలు చేస్తారని ఇటీవల ట్రంప్ ప్రశంసించారు.అయితే మస్క్ పోస్ట్ చట్టపరం అనేది పరిశీలనలో ఉంది. అమెరికా ప్రభుత్వ కార్యక్రమాల్లో మస్క్ ప్రమేయాన్ని సవాల్ చేస్తే.. వివిధ ఫెడరల్ కోర్టుల్లో దాదాపు 20 పిటిషన్లు దాఖలు అయ్యాయి. ప్రభుత్వ కార్యక్రమాల్లో మస్క్ ప్రమేయంపై ఫెడరల్ కోర్టులు ప్రశ్నించేలా చేశాయి.

## ఆరుగురి హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు

### జిల్లా కోర్టు సంచలన తీర్పు

**హైదరాబాద్ పెన్ పవర్:**ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురిని హత్య చేసిన సీరియల్ కిల్లర్ ప్రశాంత్ కు జిల్లా జడ్జి జస్టిస్ సునీత కుంచాల జీవిత ఖైదు విధించారురు. రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన వరుస హత్యల ఘటనపై తీర్పు వెలువడింది. ప్రధాన నిందితుడు ప్రశాంత్ తో పాటు సహకరించిన తల్లి కి సైతం యావజ్జీవ శిక్ష విధించారు.

### లింగమంతుల జాతరలో ఎమ్మెల్సీ కవిత

**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ ప్రజలకు లింగమంతుల జాతర శుభాకాంక్షలు. స్వామివారికి బోనం చెల్లిండం నా అదృష్టంగా భావిస్తున్నానని ఎమ్మెల్సీ కవిత అన్నారు. సమ్మక్క సారక్క జాతర తరువాత రెండో అతి పెద్ద జాతర లింగమంతుల జాతర. తెలంగాణ రాష్ట్ర సంప్రదాయం, సంస్కృతులకు లింగమంతుల జాతర నిదర్శనం. -కేసీఆర్ హయాంలో జాతరకు 14 కోట్ల నిధులు కేటాయించడం జరిగింది. ఆలయాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేశాం. ఈ ప్రభుత్వం సౌకర్యవంతమైన ఏర్పాట్లు చేయాలని కోరుతున్నామని అన్నారు.

## నీటిని వృధా చేస్తే రూ.5వేల జరిమానా.. ఎక్కడంటే..

**హైదరాబాద్ పెన్ పవర్:**వేసవి కాలం రాకముందే ఎండలు దంచి కొడుతున్నాయి..రోజువారీ ఉష్ణగ్రతల కంటే అదనంగా 2నుంచి 4 డిగ్రీలు ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. దీంతో కొన్ని చోట్ల అప్పుడు మంచినీటి కొరత ఏర్పడుతోంది. ముఖ్యంగా మహానగరాల్లో తాగునీటి కోసం ప్రజలు రోడ్డెక్కాల్సిన దుస్థితి. సిలికాన్ వ్యాలీ అయిన బెంగళూరులో వేసవి రాకముందే మండే ఎండలతో నీటికోసం ప్రజలు అల్లాడిపోతున్నారు. బెంగళూరు వాసుల తాగు నీటి సమస్యను తీర్చేందుకు బెంగళూరు వాటర్ బోర్డు కీలక నిర్ణయం తీసుకుంది.



నీటిని వృధా చేస్తే చర్యలు తప్పవని బెంగళూరు వాటర్ బోర్డు హెచ్చరించింది. నీటి వృధాను అడ్డుకునేందుకు కొత్త రూల్స్ పెట్టింది. కార్ వాషింగ్, గార్డెనింగ్, డెకరేటివ్ ఫౌంటెన్లు వంటి అనవసరమైన వాటికి, మాల్స్, సినిమా హాళ్లలో కూడా తాగునీటిని ఉపయోగించకూడదని వార్నింగ్ ఇచ్చింది.. ఇలా చేస్తే రూ. 5వేల జరిమానా విధించనున్నట్లు తెలిపింది.

రూల్స్ అతిక్రమించడం రీపీట్ చేస్తే ప్రతీ సారీ మరో 500లు పెంచుతామని హెచ్చరించింది. ఎవరైనా నీటిని వృధా చేసినట్లు కనిపిస్తే వెంటనే 1916కి డయల్ చేసి బోర్డుకు తెలియజే యాలని, నీటివరుల పరిరక్షణలో ప్రజలు చురుకైనా పాత్ర పోషించాలని బెంగళూరు జలమండలి కోరింది. బెంగళూరులో వేసవి కాలంకంటే సాధారణ నెలల్లో కూడా నీటి సమస్య ఉంటుంది.. ఇక ఎండాకాలం వచ్చింది నీటి సమస్య మరింత తీవ్రతరం అవుతుంది. బెంగళూరులో 300 నుంచి 500 మిలియన్ లీటర్లు నీటి కొరతను ఎదుర్కొంటుందని బెంగళూరు వాటర్ బోర్డు లెక్కలు చెబుతున్నారు. రాబోయే నెలల్లో నీటి సంక్షోభం మరింత తీవ్రమయ్యే అవకాశం ఉందని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ నిపుణులు హెచ్చరించారు. బెంగళూరు నగరానికి తాగునీటి సోర్స్ కావేరీ నది.. రోజుకు దాదాపు 1450 మిలియన్ లీటర్ల నీటిని కావేరీ నది నుంచి బెంగళూరు నగరానికి తరలిస్తుంటారు. అదనంగా భూగర్భ జలాల ద్వారా 700 మిలియన్ లీటర్ల నీరు బెంగళూరుసిటీకి అందుతుంది. సాధారణ రోజుల్లోనే నీటి కొరత ఎదుర్కొనే బెంగళరు సిటీలో ఎండా కాలం వస్తే నీటి కొరత మరింత తీవ్రతరం అవుతుంది..జాగ్రత్తగా నీటిని వాడుకోవాలి. ముఖ్యంగా తాగునీటిని అనవసర కార్యక్రమాలకు వాడకూడదు.. వాడితో కఠిన చర్యలతోపాటు.. 5వేలకు పైగా జరిమాని ఉంటుందని సిటీ వాసులను బెంగళూరు వాటర్ బోర్డు హెచ్చరించింది.

## తెల్ల గుడ్డు మంచిదా.. గోధుమ రంగు గుడ్లు మంచివా.. బర్డ్ ఫ్లూ టైంలో ఏది తింటే బెస్ట్..!




**హైదరాబాద్ పెన్ పవర్:**గుడ్లు తినడం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. గుడ్డులో ప్రోటీన్లు పుష్కలంగా ఉంటాయి. గుడ్డు పచ్చసొనలో విటమిన్ ఎ, విటమిన్ ఇ, విటమిన్ కె, ఒమేగా 3 వంటి విటమిన్లు కూడా లభ్యం అవుతాయి. ఈ పోషకాలు ఇమ్యూనిటీని బూస్ట్ చేస్తాయి. గుడ్లు తింటే ఒత్తిడి తగ్గడంతో పాటు నిద్ర మెరుగుపడుతుందని ఆహార నిపుణులు చెబుతున్నారు. అలాగే.. బరువు తగ్గడంలోనూ గుడ్లు సహాయ పడుతాయి. అయితే.. గుడ్లు తినేవారిలో ఒక సందేహం మెదులుతోంది. గుడ్లలో రెండు రకాలు చాలా రకాలు ఉంటాయి. ఇందులో తెల్ల గుడ్డు, గోధుమ రంగు గుడ్లను ప్రజలు ఎక్కువగా వాడుతుంటారు. అయితే.. తెల్ల గుడ్డు తింటే ఆరోగ్యానికి మంచిదా..? లేక గోధుమ రంగు గుడ్డు తింటే హెల్త్‌కు లాభమా అన్న దానిపై కొందరికి డౌట్లు ఉన్నాయి. దీనిపై హెల్త్ ఎక్స్‌పర్ట్స్ ఏం చెబుతున్నారో చూద్దాం..

గోధుమ రంగు, తెల్ల గుడ్ల మధ్య తేడా

గోధుమ రంగు గుడ్లను దేశీ గుడ్లు అంటారు. తెల్ల గుడ్డును పౌల్ట్రీ గుడ్డు అంటారు. తెల్ల గుడ్లలో ప్రోటీన్ ఉంటుంది. గోధుమ రంగు గుడ్లలో ప్రోటీన్‌తో పాటు కాల్షియం, కేలరీలు కూడా ఉంటాయి. తెల్ల గుడ్లలో గోధుమ రంగు గుడ్ల కంటే కాస్త తక్కువగా ప్రోటిన్ ఉంటుంది. కానీ ఇవి రెండు రకాల గుడ్లు ఆరోగ్యానికి మేలు చేస్తాయి. గోధుమ రంగు గుడ్డులో తెల్ల గుడ్డు కంటే ప్రోటీన్, కాల్షియం, కేలరీలు కొంచెం ఎక్కువగా ఉండటంతో.. ఈ గుడ్డుకు కొంచెం ధర ఎక్కువగా ఉంటుంది. అలాగే.. గోధుమ రంగు గుడ్డు లోపల పసుపు భాగం తెల్ల గుడ్డులోని పసుపు భాగం కంటే కొంచెం ముదురు రంగులో ఉంటుంది. ఇది కొంచెం ఎక్కువ పోషకమైనదిగా పరిగణించబడుతుంది. సో.. తెల్ల గుడ్డు కంటే..

గోధుమ రంగు గుడ్డు బెటర్ అని కొందరు ఆహార నిపుణులు పేర్కొంటున్నారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా బర్డ్ ఫ్లూ కలకలం రేపుతోన్న విషయం తెలిసిందే. ముఖ్యంగా కోళ్ల ఫామ్ లలో పెంచుతున్న కోళ్లపై బర్డ్ ఫ్లూ తీవ్రంగా ప్రభావం చూపుతోంది. బర్డ్ ఫ్లూ సోకి కోళ్ల ఫారాల్లో లక్షల సంఖ్యలో కోళ్లు మృత్యువాత పడుతున్నాయి. తెల్ల గుడ్లు కోళ్ల ఫారాల్లో పెంచే కోళ్ల నుంచే వస్తుండటంతో బర్డ్ ఫ్లూ సమయంలో వాటిని తినకపోవడమే బెటర్ అంటున్నారు ఆరోగ్య నిపుణులు. గుడ్డు లేని ఉండలేని వారు తెల్ల కోడి గుడ్డు కంటే.. దేశీ కోడి గుడ్లను తినడం మంచిదని సూచిస్తున్నారు.

**గుడ్లు కొనేటప్పుడు ఈ చిట్కాలను ఫాలో అవ్వండి:**

గుడ్లను ఎంచుకునేటప్పుడు వాటి ఆకారాన్ని జాగ్రత్తగా పరిశీలించాలి


శుభ్రమైన, పగలని గుడ్లను తీసుకోండి

ఎక్కువ కాలం నిల్వ ఉంచిన గుడ్లను కొనకండి

గుడ్లు ఎంచుకునేటప్పుడు, వాటి సైజ్ ను చూడండి.

గుడ్లు కొన్న తర్వాత చల్లని ప్రదేశంలో పెట్టండి

# దేవున్ని కూడా వదలరా..! శ్రీశైలంలో నకిలీ దర్శనం టికెట్ల కలకలం




**హైదరాబాద్ పెన్ పవర్:**శ్రీశైలంలో శ్రీస్వామివారి వీఐపీ బ్రేక్ దర్శనం(స్పర్శ దర్శనం) నకిలీ టికెట్లు కలకలం భక్తులలో కలవర పెడుతుంది. కొందరు వ్యక్తులు నకిలీ టికెట్లు తయారు చేసుకుని భక్తులను మోసం చేసి శ్రీస్వామివారి స్పర్శ దర్శనానికి తీసుకెలుతూ క్యూలైన్లు దాటుకుని లోపలికి ప్రవేశించారు. అయితే గర్భాలయ దర్శనానికి వేళ్లే మెయిన్ గేట్ దగ్గర సిబ్బందికి అనుమానం వచ్చి టికెట్లు పరిశీలించడంతో కేటుగాళ్ల గుట్టు రట్టైంది. సిబ్బందికి అడ్డంగా దొరికిపోయారు. అయితే ఈ నకిలీ టికెట్లు కేటుగాళ్లు మూడు రోజుల కిందటే పట్టుబడ్డారు. ఆలస్యంగా ఈ ఘటన వెలుగులోకి వచ్చింది.శ్రీశైలం దేవస్థానంలో కొందరు కేటుగాళ్లు ఈజీ మనీకి అలవాటు పడి సాహసం చేయరా డింభకా అన్న చందంలా ఏకంగా నకిలీ టికెట్లను ఇంటర్ నెట్లో తయారు చేశారు. ఫేక్ టికెట్లను భక్తులకు ఇచ్చి ఆలయంలోకి దర్శనానికి పంపిస్తుండగా తనిఖీల్లో నకిలీ టికెట్ల బాగోతం బట్టబయలు అయింది. పాత టికెట్లను నెట్లోఎడిటింగ్ చేసి తేదీలను సంవత్సరాన్ని మార్పు చేసి దేవస్థానం అధికారులకు టికెట్లపై అనుమానం రాకుండా సరిదిద్ది మధ్యాహనం సమయంలో స్పర్శదర్శనానికి భక్తులను పంచించే ప్రయత్నం చేశాడు ఓ కేటుగాడు.

ఈ నకిలి టికెట్లను స్కాన్ చేస్తే విషయం బయట పడుతుందోమెనన్న అతి తెలివితో ఓ కేటుగాడు భక్తులు వెళ్లే స్పర్శదర్శనం దారిలో కాకుండా దారి మల్లించి ఉచిత దర్శనం క్యూలైన్ల వద్ద నుండి తీసుకుపోయే పని చేశాడు. అక్కడ టికెట్లను తనిఖీ చేస్తోన్న సిబ్బందికి అనుమానం రావడంతో అధికారులకు సమాచారం అందించారు. ఆలయ అధికారులు ఆరా తీయగా టికెట్లు నకిలీవి అని తేలింది.

ఆ టికెట్ల పై దేవస్థానం సీల్ (స్టాంపు)ను, సంతకం ఫోర్జరీ చేయడం ఉద్యోగులలో చర్చనీయాంశంగా మారింది. స్పర్శదర్శనం టికెట్లను అంతర్ జాలంలో ఎడిటింగ్ చేసి భక్తులను తీసుకుపోయే దందా ఎంతకాలం నుండి సాగుతుందో అధికారుల విచారణలో వెల్లడి కావాల్సి ఉంది. ఈ విషయంపై దేవస్థానం అధికారులు జరిగిన సంఘటనపై క్యూలైన్ల ఇంచార్జ్ ఏఈవో స్వాములు పర్యవేక్షకురాలు హిమబిందు గోప్యంగా విచారణ చేసి ఈవోకు సమాచారం ఇచ్చారు. పర్యవేక్షకురాలు హిమబిందు, ఏఈఓ స్వాములు నకిలి టికెట్లను పరిశీలించారు. నకిలి టికెట్లని తెలడంతో ఈఓ శ్రీనివాసరావు దృష్టికి తీసుకెళ్లారు. అయితే ఈ నకిలి టికెట్లు దందా ఎంత కాలం నుండి జరుగుతుందోనని అధికారులు విచారణ చేస్తున్నారు. ఈ విషయంపై దేవస్థానం అధికారులు భాధ్యులైన వారిపై ఎటువంటి చర్యలకు ఉపక్రమిస్తుందో చూడాల్సి ఉంది.

# టెస్లా భారత్ లోకి వస్తే పోటీని ఎలా తట్టుకుంటారు? అని అడిగితే ఆనంద్ మహీంద్రా సమాధానం ఇదే

- 1991లో ఆర్థిక సంస్కరణల తర్వాత ఇలాంటి ప్రశ్నలే ఎదురయ్యాయన్న ఆనంద్
- పోటీని తట్టుకుని నిలబడ్డామని వెల్లడి
- మహీంద్రా ఉత్పత్తులపై ఉన్న నమ్మకమే ఇందుకు కారణమని స్పష్టీకరణ
- టెస్లా వచ్చినా తమ సంస్థ ఇలాగే ముందుకు సాగుతుందని ఆత్మవిశ్వాసం
- ఎలాన్ మస్క్‌కు ఎప్పటిలాగే మద్దతిస్తామని వివరణ



**హైదరాబాద్ పెన్ పవర్:**టెస్లా భారత మార్కెట్ లోకి వస్తే ఆ పోటీని ఎలా తట్టుకుంటారని ఓ నెటిజన్ అడిగిన ప్రశ్నకు భారత పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రా ఆసక్తికర సమాధానం ఇచ్చారు. ఎలాన్ మస్క్‌కు చెందిన టెస్లా భారత్‌లోకి అరంగేట్రం చేయనున్నట్లు సంకేతాలు ఇచ్చింది. ఈ నేపథ్యంలో ఓ నెటిజన్ పైవిధంగా ప్రశ్నించారు. 1991లో ఆర్థిక సంస్కరణలు చేపట్టిన తర్వాత ఇలాంటి ప్రశ్నలే ఎదురయ్యాయని, అప్పుడు మార్కెట్‌లోకి వచ్చిన టాటా, సుజుకీ వంటి ఎన్నో ఇతర కంపెనీలతో పోటీని తట్టుకొని నిలబడ్డామని గుర్తు చేసుకున్నారు. మహీంద్రా ఉత్పత్తులపై ఉన్న నమ్మకమే ఇందుకు కారణమని పేర్కొన్నారు. టెస్లా మార్కెట్‌లోకి వచ్చినా తమ సంస్థ ఇలాగే ముందుకు వెళుతుందని ఆయన పేర్కొన్నారు. భారత ప్రజలు, వినియోగదారులు ఇస్తున్న ప్రోత్సాహంతో పోటీకి తగ్గట్టు తమను తాము మార్చుకుంటామని ఆయన పేర్కొన్నారు. 2018లో ఎలాన్ మస్క్ సంస్థలు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు ఆయనకు మద్దతు ఇస్తూ పెట్టిన పోస్టును ఆనంద్ మహీంద్రా షేర్ చేశారు. అప్పుడు ఆయనకు ఎలాగైతే మద్దతిచ్చామో, ఇప్పుడు కూడా అలాగే ఉంటామని అన్నారు.

# తెలంగాణ ప్రభుత్వ హయాంలో నే పెద్దగట్టు అభివృద్ధి...

**హైదరాబాద్ పెన్ పవర్:**గుట్టపై లింగమంతుల స్వామిని మాజీ ఎమ్మెల్యేలు తలసాని శ్రీనివాస్ యాదవ్, దర్శించుకున్నారు. జాతరకు వచ్చిన మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ కు యాదవ సంఘాల నాయకులు స్వాగతం పలికారు. తలసాని మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం 14 కోట్ల రూపాయల వ్యయంతో భక్తులకు అనేక అభివృద్ధి పనులు చేపట్టింది. రాష్ట్రంలో సమ్మక్క సారక్క జాతర తర్వాత అతిపెద్ద రెండోది లింగమంతుల జాతర. 5 రోజుల పాటు జరిగే జాతరకు లక్షలాదిమంది భక్తులు హాజరవుతారు. జాతర నిర్వహణకు కాంగ్రెస్ ప్రభుత్వం 5 కోట్లు మంజూరు చేసినట్లు ప్రకటించింది. అభివృద్ధి పనులు జరిగిన ఆనవాలు లేవు. సరైన ఏర్పాట్లు లేక భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. భక్తులు ఇబ్బందులకు గురికాకుండా చూడాలని అన్నారు.

## శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో తప్పిన పెను ప్రమాదం.. కొంచముంటే..




**హైదరాబాద్ పెన్ పవర్:** శంషాబాద్ ఎయిర్ పోర్టులో మంగళవారం (ఫిబ్రవరి 18) బ్లూ డార్ట్ కార్గో విమానం అత్యవసరంగా ల్యాండ్ అయ్యింది. చెన్నై నుంచి హైదరాబాద్ వస్తోన్న క్రమంలో కార్గో ఫ్లైట్ ల్యాండింగ్ గేర్‌లో సాంకేతిక లోపం తలెత్తింది. వెంటనే అప్రమత్తమైన పైలట్ శంషాబాద్ ఎయిర్ పోర్టు అధికారులకు సమాచారం అందించాడు. ఎమర్జెన్సీ ల్యాండింగ్‌కు అనుమతి ఇవ్వాలని కోరాడు. ఇతర విమానాలను ఆపి వెంటనే కార్గో ఫ్లైట్ అత్యవసర ల్యాండింగ్‌కు శంషాబాద్ ఏటీసీ అధికారులు పర్మిషన్ ఇచ్చారు.

దీంతో కార్గో విమానం ఎయిర్ పోర్టులో సేఫ్‌గా ల్యాండ్ అయ్యింది. నిత్యం ప్రయాణీకుల రద్దీతో హడావుడిగా ఉండే శంషాబాద్ ఎయిర్ పోర్టులో పెను ప్రమాదం తప్పడంతో ప్రయాణికులు, అధికారులు, ఎయిర్ లైన్స్ సంస్థ ఊపిరి పీల్చుకుంది. విమానం ల్యాండ్ అయిన అనంతరం రంగంలోకి దిగిన అధికారులు ఫ్లైట్‌లో సాంకేతిక సమస్య తలెత్తడానికి గల కారణాలపై ఆరా తీస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు

## హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డుపై ఖరీదైన కార్లతో స్టంట్... అరెస్ట్ చేసిన పోలీసులు




**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్‌లో రెండు లగ్జరీ ఎస్‌యూవీ కార్లతో ప్రమాదకర స్టంట్ చేసిన నిందితులను రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయ పోలీసులు అరెస్ట్ చేశారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు అక్కడి సీసీ కెమెరాల్లో నమోదయ్యాయి. దీంతో కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేపట్టారు. లగ్జరీ కార్లతో స్టంట్ చేసిన యువకులను అబ్దుల్లా, సిద్ధిక్‌గా గుర్తించారు. వారిని పోలీసులు ఈరోజు అరెస్ట్ చేశారు. స్టంట్ చేసిన రెండు లగ్జరీ కార్లను పోలీసులు సీజ్ చేశారు.ఫిబ్రవరి 9వ తేదీన ఔటర్ రింగు రోడ్డులోని ఐదు వరుసల రహదారిపై టయోటా ఫార్చ్యూనర్, బీఎండబ్ల్యూ కార్లతో విన్యాసాలు చేసినట్లు సీసీ కెమెరా ఫుటేజీ రికార్డు అయింది. ఆ కార్లను ఒకేచోట సర్కిల్‌గా తిప్పారు. ఇందుకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమంలో వైరల్‌గా మారింది. ఈ విన్యాసాలపై రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయ పోలీసులు కేసు నమోదు చేసి, సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా నిందితులను గుర్తించారు. వారిని ఈ రోజు అరెస్ట్ చేశారు.

## 60జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్టులు భూసేకరణ, నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి :

**హైదరాబాద్ పెన్ పవర్:**జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్ట్ పనులు సంబంధించిన పలు భూ సంబంధిత పెండింగ్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ తెలిపారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని సమావేశ మందిరంలోజాతీయ రహదారులకు, రైల్వే ప్రాజెక్ట్ పనులు సంబంధించిన పలు భూ సంబంధిత పెండింగ్ అంశాలు,నిర్మాణ పురోగతి పనులపై జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ వర్చువల్ విధానంలో నేషనల్ హైవే పి డి లు, గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, సూళ్లూరుపేట, శ్రీకాళహస్తి ఆర్డీఓలు, కిరణ్మయి, భానుప్రకాష్ రెడ్డి సంబంధిత మండలాల తాసిల్దార్లు తదితర సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. తిరుపతి జిల్లాలో జాతీయ రహదారుల అభివృద్ధి కొరకు చేపడుతున్న జాతీయ రహదారుల నిర్మాణ పనులు, రైల్వే ప్రాజెక్ట్స్ పనులు పురోగతిలో ఉన్న కడప ? రేణిగుంట , తిరుపతి ? మదనపల్లి , రేణిగుంట ? నాయుడుపేట ఆరు లైన్లు రహదారులు నిర్మాణం, తిరుపతి బైపాస్ వేగవంతం చేయాలని, రేణిగుంట నుండి చెన్నై వరకు 4 లేన్ల రహదారుల పనులు పూర్తి చేయాలని భూ సేకరణకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలనిసూచించారు. భూసేకరణ పెండింగ్ అవార్డులు పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని తెలిపారు. ప్యాకేజీ 2,3,4 జాతీయ రహదారి పనులు సాగరమాల కింద చేపట్టిన వాటిని పెండింగ్ లేకుండా రెవెన్యూ డివిజనల్ అధికారులు నేషనల్ హైవే అధికారులతో సమన్వయంతో చేసుకొని పనులు పూర్తి కావాలని అన్నారు. రైల్వే లైన్ లో భాగంగా భూ సేకరణకు సంబంధించిన పనులును సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అలాగే తిరుపతి రేణిగుంట బైపాస్ సంబంధించిన పెండింగ్ భూ సమస్యలను పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని ఆర్డీఓ లను ఆదేశించారు. ఈ సమావేశంలో ఏపీఐఐసీ జెడ్ ఎం విజమ్ భరత్ రెడ్డి, నేషనల్ హైవే పి డి లు తిరుపతి వెంకటేష్,నెల్లూరు ఎంకే చౌదరి, చెన్నై రవీంద్రరావు, డెప్యూటీ తాసిల్దార్ భాస్కర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## న్యాయస్థానం ఆదేశాలను తక్షణమే అమలు చేయాలి


**హైదరాబాద్ పెన్ పవర్:** న్యాయస్థానం ఇచ్చిన ఆదేశాలను అమలు చేసి తమకు న్యాయం చేయాలని గురుకుల అభ్యర్థులు ప్రజాభవన్ వద్ద బైఠాయించారు. భారీగా తరలివచ్చిన అభ్యర్థులు నేరుగా ప్రజాభవానికి చేరుకొని మెట్లపై కూర్చొని తమ నిరసనను తెలియజేస్తున్నారు. రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం ఆదేశాలు ఇచ్చినప్పటికీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఏమిటని ప్రశ్నించారు. ప్రజాపాలన అందిస్తామన్న కాంగ్రెస్ హామీని నమ్మి అన్ని వర్గాల ప్రజలు అధికారంలోకి తీసుకొస్తే ఇలా వ్యవహరించడం ఏమిటని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం న్యాయస్థానం ఆదేశాలను అమలు చేసి గురుకుల అభ్యర్థులకు న్యాయం చేయాలని కోరారు.

## అధైర్య పడకు.. అండగా ఉంటా

**హైదరాబాద్ పెన్ పవర్:** తండ్రి నీ కోల్పోయి దుఃఖంలో ఉన్న మంథని మాజీ ఉపసర్పంచ్, ప్రముఖ న్యాయవాది, కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఇనుముల సతీష్ ను మంత్రి శ్రీధర్ బాబు పరామర్శించ్చారు. అధైర్య పడకు అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఇనుముల సతీష్ తండ్రి ఇనుముల శంకరయ్య గత ఆరు రోజుల క్రితం మృతి చెందగా సోమవారం రాత్రి రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఇనుముల సతీష్ ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం సతీష్ తండ్రి శంకరయ్య చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఆయిలి ప్రసాద్, పట్టణ అధ్యక్షుడు పోలు శివ, నాయకులు శశిభూషణ్ కాచే ఉప్పట్ల శ్రీనివాస్, ఆకుల కిరణ్, మూల పురుషోత్తం రెడ్డి, పాల్గొన్నారు

# తెలంగాణ రాజకీయాల్లో రాహుల్ VS మోదీ.!.. కాంగ్రెస్, బీజేపీ మధ్య కులం, మతం పంచాది

**హైదరాబాద్ పెన్ పవర్:**రాష్ట్ర రాజకీయాల్లో మోదీ, రాహుల్ సెంటర్ ఆఫ్ అట్రాక్షన్ అయ్యారు. రెండు జాతీయ పార్టీల మధ్య కులం, మతం నిప్పు రాజుకుంది. మోదీ లీగల్లీ కన్వర్టెడ్ బీసీ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. దీనిపై బీజేపీ నేతలు భగ్గమంటున్నారు. మోదీ కులం సరే.. రాహుల్ గాంధీ మతమేంటో చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు. రాహల్ బ్రాహ్మిణ్ అని క్లారిటీ ఇచ్చారు టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి. అదే సమయంలో ప్రధాన మంత్రి మోదీ లీగల్లీ కన్వర్టెడ్ ఎలా అయ్యారనే అంశంపై గూగుల్ లో వెతికేశారు నెటిజెన్లు. వాస్తవానికి మోదీ కుల వృత్తి నూనె తీయడం, అమ్మడం.. తెలంగాణలో ఈ కమ్యూనిటీని గాండ్ల తేలికులు అంటారు. మన దగ్గర బీసీ జాబితాలోనే ఉన్న ఈ కులం. మోదీ ముఖ్యమంత్రి కాకముందు గుజరాత్ లో ఓసీ లిస్ట్ లో ఉంది. వీరిని చేతి వృత్తుల వారిగా కాకుండా నూనె వ్యాపారులుగా పరిగణించి ఓసీ జాబితాలో చేర్చారు. ఆ తర్వాత చేతి వృత్తులగా నోటీఫై చేస్తూ బీసీలకు మార్చారు. ఇదే విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి లీగల్లీ కన్వర్టెడ్ అని చెప్పారు. దీనిపై బీజేపీ నేతలు భగ్గుమన్నారు మోదీ కులాన్నే ప్రశ్నిస్తారా? అంటూ ఫీంకరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా బీసీ కులగణన చేపట్టింది. ఈ మేరకు అసెంబ్లీలో బీసీ కులాల వివరాలను




వెల్లడించారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. ఈ సందర్భంగా బీఆర్ఎస్, బీజేపీ నేతలు పలు అభ్యంతరాలు వ్యక్తం చేశారు.
పలువురు వివరాలు ఇవ్వలేదని ప్రకటించిన ప్రభుత్వం తాజాగా వారి కోసం కొనసాగింపు సర్వే ను నిర్వహిస్తోంది. ఈ తరుణంలో బీజేపీ నేతలు భిన్న స్వరాలు వినిపిస్తున్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ బీసీల జాబితా నుంచి ముస్లింలను తొలగించాలని, ఆ తర్వాతే బిల్లును పార్లమెంటుకు పంపితే రాజ్యాంగంలోని తొమ్మిదో షెడ్యూల్ లో పెట్టే అంశాన్ని పరిశీలిస్తామని చెప్పారు.
అదే పార్టీకి చెందిన రాజ్యసభ సభ్యుడు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ.. 42% రిజర్వేషన్ కల్పించి స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని చెబుతున్నారు. అసెంబ్లీలో తీర్మానం సరిపోతుందని అంటున్నారు. ఇదిలా ఉండగా కాంగ్రెస్ పార్టీ హామీ అమలు చేస్తుంటే తామెందుకు మద్దతు ఇవ్వాలని మరికొందరు బీజేపీ నేతలు చెబుతున్నారు. ఏది ఏమైనా తెలంగాణ కులగణన పుణ్యమా అని రాహుల్ మతం, మోదీ కులం ఇప్పుడు హాట్ టాపిక్ గా మారాయి.

# ఢిల్లీ కొత్త ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారానికి 20 రాష్ట్రాల సీఎంలు, రైతులు!

ఎల్లుండి సాయంత్రం ఢిల్లీ కొత్త సీఎం ప్రమాణ స్వీకారం

సినీ, పారిశ్రామిక ప్రముఖులు, ఇతర దేశాల దౌత్యవేత్తలకు ఆహ్వానం

హాజరు కానున్న బాబా రాందేవ్, స్వామి చిదానంద, బాబా భాగేశ్వర్ ధీరేంద్ర శాస్త్రి




**హైదరాబాద్ పెన్ పవర్:** ఢిల్లీ నూతన ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార మహోత్సవానికి 20 రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఉపముఖ్యమంత్రులు, 50 మందికి పైగా సినీ, పారిశ్రామిక ప్రముఖులు, విదేశీ రాయబారులు, కేంద్ర మంత్రులు, బీజేపీ అగ్రనేతలు హాజరు కానున్నారు. ఇటీవల జరిగిన ఢిల్లీ శాసనసభ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించింది. దాదాపు 27 సంవత్సరాల తర్వాత దేశ రాజధానిలో బీజేపీ ప్రభుత్వం కొలువుదీరనుంది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించేందుకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ వేడుకకు పలువురు సినీ ప్రముఖులతో పాటు ప్రముఖ పారిశ్రామికవేత్తలను కూడా ఆహ్వానించినట్లు సమాచారం. వీరే కాకుండా, ఢిల్లీకి చెందిన పలువురు రైతులు, మురికివాడల నివాసితులు, కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్ధిదారులను సైతం ఆహ్వానించినట్లు తెలుస్తోంది. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ప్రముఖ యోగా గురువు బాబా రాందేవ్, స్వామి చిదానంద, బాబా భాగేశ్వర్ ధీరేంద్ర శాస్త్రి హాజరు కానున్నారని బీజేపీ వర్గాలు చెబుతున్నాయి. ఎల్లుండి సాయంత్రం 4.30 గంటలకు నూతన ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు బీజేపీ వర్గాలు వెల్లడించాయి. అయితే, ముఖ్యమంత్రి అభ్యర్థి ఎవరనేది ఇంకా ప్రకటించలేదు. మాజీ ముఖ్యమంత్రి సాహిబ్ సింగ్ వర్మ కుమారుడు పర్వేశ్ వర్మ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. రేపు బీజేపీ శాసనసభా పక్షం సమావేశమై, శాసనసభా పక్ష నేతను, మంత్రులను ఎన్నుకోనుంది.